చదువుతోనే ఉజ్వల భవిష్యత్

ఎమ్మెల్సీ రఘోతంరెడ్డి

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

బెజ్జంకి, ఆగస్టు 13 : విద్యార్థులు కష్టపడి చదువుతేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పీడీ మాలతీ సురేందర్‌రెడ్డి దంపతులు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను బహూకరించగా ఎమ్మెల్సీ విద్యార్థులకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో క్రమశిక్షణతో కష్టపడితే జీవితాంతం ప్రశాంత సుఖసంతోషలతో గడిపే సువర్ణ అవకాశం వస్తుందన్నారు. విద్యార్థులు శ్రమతో చదువుతో ముందు తరాలకు ఆదర్శంగా ఉంటారన్నారు. పూర్వకాలంలో సరైన విద్యా, కుటుంబ పరిస్థితుల వల్ల వాళ్లు చదువలేకపోయారని, ఇప్పుడు మీకు మెరుగైన వసతులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, అన్ని సౌకర్యలతో విద్యాను అందిస్తున్న సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు శ్రీరాములు, పీఆర్టీయూ నాయకులు మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, తిరుపతి, ఉపాధ్యాయులు నాగయ్య, శ్రీనివాస్, రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

అల్వాలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న నాయకులు

మిరుదొడ్డి, ఆగస్టు 13 : మిరుదొడ్డి మండలంలోని అల్వాల గ్రామంలోని బాధితులు చర్ల రాజమణికి రూ.28,500 వేలు, దర్శనం మమతకు రూ.22,500 వేలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు ఎండీ. హైమద్, మధు, సుధాకర్, నాగరాజు, చెన్నా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, ఆగస్టు 13: సీఎం సహాయనిధి చెక్కులను పట్టణంలోని తొమ్మిదో వార్డులకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు కల్యాణ్‌కర్ నర్సింగరావు అందజేశారు. తొమ్మిదో వార్డులకు చెందిన కల్యాణ్‌కర్ రజితకు రూ.60వేలు, వి.అనితకు రూ.15వేలు, మౌనికకు రూ.23వేలు, విజయనిర్మలకురూ.28,500, రాజిరెడ్డికి రూ.45వేలు, భాగ్యలక్ష్మికి రూ.18,500లను అందజేశారు. నాయకులు మల్లేశం గౌడ్, శంకర్ ఉన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

రాయపోల్,ఆగస్టు 13 : సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరమని దౌల్తాబాద్ మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్ అన్నారు. దౌల్తాబాద్ మండలం తిర్మాలాపూర్ గ్రామానికి చెందిన శివంది రమేశ్‌కు రూ.54వేలు, శివంది పెద్ద పెంటయ్యకు రూ. 37వేలు, మరగోని సంతోశ్‌కు రూ.18వేలు, నల్క కరుణాకర్‌కు రూ. 15వేల రూపాయాల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం అందజేశారు. మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సర్వుగారి యాదవరెడ్డి,గ్రామ బీఆర్ఆర్ఎస్ అధ్యక్షుడు రమేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడు జనగమ వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ నీరుడి రాజనర్స్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సత్తయ్య, మండల నాయకులు ఉన్నారు.

బాధితునికి ఎల్వోసీ అందజేత

జగదేవ్‌పూర్ ఆగస్టు13: మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన లింగాల యాదగిరికి మంగళవారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డిలు రూ.రెండున్నర లక్షల ఎల్వోసీని అందజేశారు. నాయకులు రాము, దుర్గయ్య, పరమేశ్ తదితరులు ఉన్నారు.

హుస్నాబాద్ డయాలసిస్‌లో ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ సేవలు

హుస్నాబాద్,ఆగస్టు 13 : హుస్నాబాద్‌లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో నడుస్తున్న డయాలసిస్ సెంటర్‌లో ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్టు హెల్త్ స్కీమ్‌కు అనుమతులు అభించినట్లు దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ రమేశ్‌రెడ్డి తెలిపారు. దవాఖానలో ఏడాది కాలంగా డయాలసిస్ సెంటర్ విజయవంతంగా నడుస్తోందని, ఇందులో ట్రీట్‌మెంట్ కోసం కేవలం తెల్లరేషన్ కార్డు దారులకు మాత్రమే ఉచితంగా ఉంటుందని తెలిపారు. కానీ ఇటీవల ప్రభుత్వం డయాలసిస్ సెంటర్లలో ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ కార్డు హోల్డర్లకు ఉచితంగా డయాలసిస్ సేవలు అందించేందుకు అనుమతులు ఇచ్చిందన్నారు. డయాలసిస్ ట్రీట్‌మెంట్ అవసరం ఉండే ఉద్యోగులు గానీ, జర్నలిస్టులు గానీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దివ్యాంగ విద్యార్థికి వీల్‌చైర్ అందజేత

దివ్యాంగ విద్యార్థికి వీల్‌చైర్‌ను అందిస్తున్న ఎంఈవో ఉదయ్ భాస్కర్ రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 13 : మద్దూరు మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం దివ్యాంగ విద్యార్థి గడిపె సాయి కుమార్‌కు ఎంఈవో ఉదయ్ భాస్కర్‌రెడ్డి, ఎంఎన్‌వో వరదరాజులు వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మానసిక వైకల్యంతో పాటు దివ్యాంగ పిల్లల కోసం ప్రభుత్వం భవిత సెంటర్లను నడుపుతుందన్నారు. ప్రతి బుధవారం భవిత సెంటర్‌లో దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనిని దివ్యాంగ పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమలో హెచ్ఎం చంద్రశేఖర్‌శర్మ, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, ఐఈఆర్పీలు లక్ష్మణ్, మనీషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు ఐపీఎం,ఎన్‌పీఎంపై శిక్షణ

అక్కన్నపేట, ఆగస్టు 13: మండల పరిధిలోని 23 తండాల్లో లోడి సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోన్- యూనిదాస్ సహకారంతో మంగళవారం చౌడుతండాలో రైతులకు ఐపీఎం(ఇంటిగ్రేడ్ పెస్టిసైడ్స్ మేనేజ్‌మెంట్), ఎన్‌పీఎం(నాన్ పెస్టిసైడ్స్ మేనేజ్‌మెంట్)పై శిక్షణ నిర్వహించినట్లు మండల ఫీల్డ్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు. ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ బాలశేరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు వర్మి కంపోస్టు ఎరువులను వాడుకోవాలన్నారు. అధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలన్నారు. సిబ్బంది కనుకం రవీందర్, భూక్య బిచ్చు, ముడావత్ తిరుమల, పిల్లి రమేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను బీసీ ఏలో చేర్చాలి

సిద్దిపేట టౌన్,ఆగస్టు 13 : కాంగ్రెస్ సర్కార్ ముదిరాజులకు మాట ఇచ్చినట్లుగానే బీసీడీ నుంచి బీసీఏలో చేర్చాలని సంఘం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ముదిరాజ్ సంఘం నాయకులు జంగిటి శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. యమధర్మ, యాదగిరి, సతీశ్, గట్టు నర్సింహులు, మిద్దె రవి,లక్ష్మణ్, ప్రశాంత్, శ్రావణ్, శ్రీనివాస్, రాజు, రమేశ్, బాలకృష్ణ, సత్తి, నాగరాజు, రాజేశ్, శేఖర్ పాల్గొన్నారు.

బీసీఏ చేర్చితే తీరని అన్యాయం

సిద్దిపేట టౌన్, ఆగస్టు 13 : ముదిరాజులు బీసీఏలో చేర్చితే 57 కులాలకు తీరని అన్యాయం జరుగుతుందని తెలంగాణ బీసీఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నరహరి ఆవేదన వ్యక్త చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం బీసీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీఏలో చేర్చడం వల్ల బీసీఏ కేటగిరిలో ఉన్న అర్థసంచార, సంచార, విముక్తి, ఆదిమ జాతులు బతుకులు ఆగమైతాయన్నారు. అనంతరం బీసీఏ హక్కుల పరిరక్షణ సమితి సిద్దిపేల జిల్లా కమిటీని ప్రకటించింది. జిల్లా అధ్యక్షుడిగా అల్పుల స్వామి, ఉపాధ్యక్షుడిగా అల్లకుంట మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా పంపరి కనకయ్యలను నియమించారు.

ప్రైవేటుకు రెఫర్ చేస్తున్నారంటూ ఆరోపణ

సిద్దిపేట, ఆగస్టు 13 : సిద్దిపేట మెడికల్ కళాశాల ప్రభుత్వ దవాఖానకు వస్తున్న పేషెంట్లను ప్రైవేటుకు రెఫర్ చేస్తున్న సంఘటనలు కొంత కాలంగా సిద్దిపేట మెడికల్ కళాశాల దవాఖానలో చోటు చేసుకుంటున్నారని రాష్ట్ర దంత వైద్యుల సంఘం సభ్యులు ఆరోపించారు. మంగళవారం సిద్దిపేట మెడికల్ కళాశాల దవాఖాన వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర దంత వైద్యుల సంఘం అధ్యక్షుడు స్వామి మాట్లాడారు. మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఇద్దరు దంతవైద్యులు దవాఖానకు రాకుండా రిజిష్టర్‌లో సంతకాలు చేస్తున్నారని ఆరోపించారు. పేద పేషంట్లను సౌకర్యాలు లేవని చెప్పి ఇబ్బందులకు గురి చేస్తున్నారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

బంద్ ప్రశాంతం

- బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా..
- గజ్వేల్‌లో స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్న వ్యాపారులు

ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌లోని వివేకానంద విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న హైందవులు

గజ్వేల్, ఆగస్టు 13 : బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం గజ్వేల్‌లో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుంచి వ్యాపార, వాణిజ్య సముదాయలు, పెట్రోల్ పంపులు నిర్వాహకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఉదయం అంగడిపేట హనుమాన్ దేవాలయం నుంచి ఇందిరాపార్కు మీదుగా ప్రారంభమైన ర్యాలీలో హైందవ సోదరులు పాల్గొని వివేకానంద విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. 'సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్' అంటూ నినాదాలు చేస్తు ర్యాలీని కొనసాగించారు. ర్యాలీలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, అర్చకులు రాజశేఖర శర్మ, నంద బాలశర్మ, శ్రీనివాస చార్యు లు, హైందవ సోదరులు బాలకుమార్, ఉడేం కృష్ణారెడ్డి, మల్లేశం, గుంటుక రాజు, బుక్క రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, గాడిపల్లి భాస్కర్, స్వామిచారి, రవీందర్, ఆర్‌కే శ్రీను, గోలి సం తోశ్, జంగం రమేశ్, రాజారాం, లక్ష్మీ నర్సింహరెడ్డి, శివారెడ్డి, అమరేందర్, బారు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట,ఆగస్టు 13 : బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు వ్యతిరేకంగా హిందు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సిద్దిపేటలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా కొన సాగింది. పట్టణంలోని పలు వాణిజ్య, వ్యాపా ర సముదాయాలు, విద్యా సంస్థలు, కార్యా లయాలు బందును స్వచ్ఛందంగా పాటించాయి.

ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి : మంత్రి సీతక్క

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు13 : సిద్దిపేట జిల్లాలోని గ్రామ, మున్సిపాలిటీల్లో ప్రతి శుక్రవారం రోజున డ్రై డే నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర స్థాయి సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, డీఆర్‌డీఏ పీడీ జయదేవ్ ఆర్యా, జడ్పీ సీఈవో రమేశ్, డీపీవో దేవకీదేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి దరఖాస్తులను పరిశీలించి..

సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు13: మహిళా శక్తి దరఖాస్తులను పరిశీలించి బ్యాంకులకు పంపించాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులకు సూచించారు. మంగళవారం 5 మున్సిపల్ మెప్మా సిబ్బందితో మహిళా శక్తి కార్యక్రమంపై పురోగతిపై రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. యూనియన్ బ్యాంక్ ప్రతినిధి అరుణ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధి జయంత్, ఏపీజీవీబీ బ్యాంక్ ప్రతినిధి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం

పోలీస్ అధికారులకు నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ అందజేస్తున్న సీపీ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు 13 : మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ పిలుపునిచ్చారు. మంగళవారం నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా వంద కిట్లను పంపిణీ చేశారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం అన్నారు. అదనపు డీసీపీ మల్లారెడ్డి, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐ చంద్రం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొండపాకలో గ్రామసభ

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న అధికారులు

కొండపాక(కుకునూరుపల్లి), ఆగస్టు 13 : కొండపాక మండల కేంద్రంలో బురదమయంగా ఉన్న రోడ్డుపై గ్రామస్తులు నాట్లు వేసి నిరసన తెలియజేశారన్న కథనం ఈ నెల 8న నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కాగా స్పందించిన అధికారులు మంగళవారం కొండపాకలో స్పెషల్ ఆఫీసర్ అమీనాబేగం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభకు హాజరైన సంబంధిత కాంట్రాక్టర్‌కు పనులు పూర్తి చేయాలని స్పెషల్ ఆఫీసర్ సూచించడంతో పాటు గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. తీర్మానం చేసిన ప్రకారం 50 ఫీట్ల రోడ్డు నిర్మాణం చేపట్టి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అమీనాబేగం మాట్లాడుతూ 'నమస్తే తెలంగాణ'లో రోడ్డు సమస్యపై కథనం రావడంతో సమస్యపై స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ద్వారా గ్రామసభ ఏర్పాటు చేసినట్లు ప్రజల అభిప్రాయ తీర్మానం మేరకు పనులు కొనసాగిస్తామని తెలిపారు.

కేడీసీసీని సందర్శించిన ఈశాన్య రాష్ట్రాల బృందం

ఫంక్షన్‌హాల్‌ను పరిశీలిస్తున్న బృంద సభ్యులు

బెజ్జంకి, ఆగస్టు 13 : మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధుల బృందం మంగళవారం సందర్శించింది. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూర్‌లో జరిగే బ్యాంకులలో రిస్క్ మేనేజ్‌మెంట్, రిస్క్‌బేస్ట్ ఆడిట్‌పై జరిగే క్యాంపస్ ట్రైనింగ్‌లో భాగంగా సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. బెజ్జంకి సహకారం సంఘం పనితీరు బాగుందని, లాభాల్లో కొనసాగడాన్ని అభినందించారు. కార్యక్రమంలో సీఈవో సత్యనారయణరావు, పీఏసీఎస్ డెవలప్‌మెంట్ అధికారి సత్యనారయణ, వైస్ చైర్మన్ బండి రమేశ్, సీఈవో వాసు, డైరెక్టర్లు భూమ య్య, నరేశ్, రవీందర్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశం, ప్రతినిధుల బృంద సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కొమురవెల్లి, ఆగస్టు 13 : కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కడమంచి మల్లేశం, కడమంచి తిరుపతి ఆటోలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ తుఫ్రాన్‌కు చెందిన సందీప్ అనే వ్యక్తికి విక్రయిస్తున్నారు. మంగళవారం కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి అక్రమంగా తరలిస్తున్న 16 క్వింటాళ్ల 30 కిలోల రేషన్ బియ్యా న్ని స్వాధీనం చేసుకొని కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు.

తొగుటలో..

తొగుట ఆగస్టు 13 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని టాస్క్ పోలీసులు మంగళవారం ఎల్లారెడ్డిపేట వద్ద 40 క్వింటాళ్ల పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని ఎల్లారెడ్డిపేట వద్ద పోలీసులు ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంపై టా స్క్ ఫోర్స్ పోలీసులు,తొగుట పోలీసులు వెళ్లి పట్టుకొని అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆటో డ్రైవర్‌ని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికాంతారావు తెలిపారు.

ఆలేటి రమేశ్‌కు శ్రీదేవి సినీ అవార్డు

అవార్డును అందుకుంటున్న ఆలేటి రమేశ్

చేర్యాల, ఆగస్టు 13 : చేర్యాల మండలంలోని చుంచనకోటకు చెందిన ఆలేటి రమేశ్ మంగళవారం శ్రీదేవిసినీ అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి సినీనటి శ్రీదేవి జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా అందజేసే శ్రీదేవి సినీఅవార్డును హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో నిర్వాహకులు రమేశ్‌కు ప్రదానం చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మాట్లాడుతున్న మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్‌పర్సన్ గంగ్రు శోభారాణి

జగదేవ్‌పూర్, ఆగస్టు13 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అందుకు ప్రభుత్వం తోడ్పాటును అందిస్తున్నదని మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్‌పర్సన్ గంద్రు శోభారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పీస్ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య ఆధ్వర్యంలో జీవవైవిధ్యంపై మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఆమెను సంస్థ డైరెక్టర్ మహిళా సంఘం సభ్యులు ఆమెను సన్మానించారు. మాజీ ఎంపీటీసీ కవిత, కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు రాము, సిబ్బంది శోభారాణి, వెంకటలక్ష్మి, నాగమణి, పద్మ, మహేశ్, రాజు, నరేశ్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఎమ్మార్పీఎస్ నేతలు

హుస్నాబాద్‌లోని అంబేద్కర్-చౌరస్తాలో నినాదాలు చేస్తున్న నేతలు

హైదరాబాద్‌లోని ఎమ్మార్పీఎస్ విజయ దండోరా యాత్రకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, చేర్యాల, కొండపాక నుంచి ఎమ్మార్పీఎస్‌నాయకులు, కార్యకర్తలు మంగళవారం పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ముందుగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి వివిధ వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఎస్సీవర్గీకరణతోనే మాదిగలు, మాదిగ ఉపకులాలకు మేలు జరుగుతుందని తెలిపారు. -సిద్దిపేట జిలానెట్‌వర్క్, ఆగస్టు 13

దుబ్బాక జూనియర్ కళాశాలను సందర్శించిన డీఐవో

జూనియర్ కళాశాలలో అధ్యాపకులతో సమావేశమైన డీఐవో హిమబిందు

దుబ్బాక, ఆగస్టు13 : దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం డీఐవో (జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి) హిమబిందు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో రికార్డులను పరిశీలించి, కళాశాల అధ్యాపకులతో సమావేశమయ్యారు. విద్యార్థులకు గుణాత్మక విద్యనందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రైవేటు కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలలో మంచి ఫలితాలు సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

తొగుట ఆగస్టు 13 : తొగుట మండలం గుడికందుల గ్రామానికి చెందిన తూంకుంట్ల కృష్ణారెడ్డి (49) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, గ్రామస్తుల వివరాల ప్రకారం.. గ్రామంలో ఇల్లు నిర్మాణానికి, ఫెర్టిలైజర్ షాప్ పెట్టుటకు తెలిసిన వారి వద్ద రూ. 20 లక్షల వరకు అప్పులు చేశాడు. మిరుదొడ్డి యూనియన్ బ్యాంకులో ఇల్లు తాకట్టు పెట్టి రూ. 10 లక్షల లోన్ తీసుకున్నాడు. అప్పుల బాధతో తీవ్ర మనస్తాపానికి గురై సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డిమందు తాగి పడి ఉన్నాడు. కుటుంబ సభ్యులు వచ్చి చూసి దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. కు టుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మిరుదొడ్డి పోలీసులు తెలిపారు.

తపాలా సేవలు వినియోగించుకోవాలి

మద్దూరు (ధూళిమిట్ట), ఆగస్టు 13 : తపాలా శాఖ అందిస్తున్న వివిధ రకాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పీ మదన్ మోహన్, ఇండియన్ పోస్టల్ పేమెంట్ (ఐపీపీబీ) జనగామ బ్రాంచ్ మేనేజర్ బానోత్ రమేశ్ కోరారు. మంగళవారం ధూళిమిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మదన్ మోహన్, రమేశ్ మాట్లాడుతూ తపాలా శాఖలో వివిధ రకాల సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పోస్టాఫీసుల్లో రికరింగ్ డిపాజిట్, సేవింగ్ బ్యాం క్, పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్‌లతో పాటు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకులో రూ. 555లకు రూ. 10 లక్షలు, రూ. 749లకు 15లక్షల ప్రమాద బీమా ఉన్నట్లు తెలిపారు. అంతకుముందు తపాల సేవల గురించి ఏఎస్పీ అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి అనిత, ఎమ్‌వోలు మల్లారెడ్డి, భిక్షపతి, బీపీఎంలు ప్రవళిక, నర్సింహులు, సిద్దేశ్వర్, పరశురాంరెడ్డి, రాజు, తిమ్మయ్య, భార్గవి, ఉషారాణి, తపాలా సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు అండగా నిలుద్దాం

కొమురవెల్లి, ఆగస్టు 13 : కేరళలో వరద బాధితులకు అండగా నిలుద్దామని సీపీఎం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలో సీపీఎం రైతు సంఘం ఆధ్వర్యంలో నిధుల సమీకరణ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం కేరళలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి పూర్తి స్థాయి నిధులు అందించాలని డిమాండ్ చేశారు. కేరళ వరద బాధితులకు సంఘీభావంగా విరివిగా ఆర్థిక సహకారం అందజేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నక్కల యాదవరెడ్డి, కృష్ణారెడ్డి, రాంసాగర్ మాజీ సర్పంచ్ రవీందర్, ఆరుట్ల రవీందర్, రాంరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట,ఆగస్టు13 : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ ఎంపీటీసీ ఎర్ర ఎల్లం, జిల్లా నాయకులు కోటగిరి ప్రభాకర్, బీఆర్ఎస్వీ రూరల్ మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంకటపూర్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు కంది సత్తయ్య, అంబటి దేవేందర్, తరిగొప్పు ల తిరుపతి, మహేశ్, ఎర్ర హర్షవర్ధన్ రావు, చింతల రాములు, బాబు, పరమేశ్వర్, ప్రశాంత్, బీరయ్య పాల్గొన్నారు.

పెద్దగుండవెల్లి ఎల్లమ్మకు ఎమ్మెల్యే సతీమణి పూజలు

దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి రేణుకా ఎల్లమ్మదేవికి పూజలు చేస్తున్న మంజులత

దుబ్బాక, ఆగస్టు13 : దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో మంజులతను బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. నాయకులు కిషన్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పల్లాను కలిసిన పోతిరెడ్డిపల్లి నాయకులు

ఎమ్మెల్యే పల్లాకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చేర్యాల, ఆగస్టు 13 : మాధవరెడ్డి డ్యాం, బయన్నచెరువులోకి తపాస్‌పల్లి నుంచి గోదావరి జలాలు పంపింగ్ చేయించాలని కోరుతూ మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్, నాయకులు ఉన్నారు.

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రమేశ్ గౌడ్

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 13: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా అనగోని రమేశ్ గౌడ్‌ను నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి నరేంద్రగౌడ్ ఉత్తర్వులు జారీచేశారు. హుస్నాబాద్ ప్రాంతంలో బీసీ సంక్షేమానికి కృషిచేయాల్సింది గా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన నరేంద్రగౌడ్‌కు రమేశ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈజీఎస్ నిధుల దుర్వినియోగంపై అధికారుల విచారణ

కొండపాక(కుకునూరుపల్లి), ఆగస్టు 13 : కుకునూరుపల్లి మండలంలోని మంగోల్‌లో ఇటీవల ఈజీఎస్ సామాజిక తనిఖీలో నిధులు దుర్వినియోగం చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం 'నమస్తే తెలంగాణ'తో పాటు పలు దినపత్రికలు ప్రచురించడంతో మంగళవారం ఈజీఎస్ నిధుల దుర్వినియోగంపై అడిషనల్ డీఆర్‌డీఏ బాలకృష్ణ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బాలకృష్ణ తెలిపారు.

బ్రెయిన్‌స్ట్రోక్‌తో వ్యక్తి మృతి

వర్గల్,ఆగస్టు 13 : బ్రెయిన్ స్ట్రోక్‌తో వ్యక్తి మృతిచెందిన సంఘటన చౌదర్‌పల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మానుక మల్లేశంగౌడ్ 20 ఏండ్లకు పైగా స్థానిక బస్టాండ్ సమీపంలోని ఖాళీస్థలంలో గల గుడిసెలో హోటల్ నడుపుతూ ఉండేవాడు. వారంరోజుల కింద బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో హైదరాబాద్ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మంగళవారం చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. హోటలే జీవనాధారంగా బతుకుతున్న మల్లేశం కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగానే మృతిచెందాడని బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గుప్తా, పడిగె రాజు, గ్రామగౌడ సంఘం నాయకులు తాళ్ల నర్సింహులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాల ని వారు విజ్ఞప్తి చేశారు.

ఉద్యమకారుల విజయం

నంగునూరు, ఆగస్టు 13 : ఎస్సీ వర్గీకరణ తీర్పుతో మంద కృష్ణకు, బీజేపీ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి దేవులపల్లి రాజేందర్ అన్నారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏండ్ల పోరాటంలో అమరులైన వారి త్యాగ ఫలితంగానే సుప్రీంకోర్టు నుంచి అనుకూల తీర్పు వచ్చిందన్నారు. వర్గీకరణ ఏ ఒక్కరి విజయం కాదని.. మాదిగ ఉద్యమకారుల విజయమని ఆయన తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠ

సిద్దిపేట,ఆగస్టు 13 : సిద్దిపేట పట్టణంలోని భరత్‌నగర్‌లోని శ్రీయోగిలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం జరిగిన గణపతి సుబ్రహ్మణ్య సర్ప నందీశ్వర విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ పాల్గొన్నారు.

వెంటనే విరమించుకోవాలి

మిరుదొడ్డి, ఆగస్టు 13 : మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టకొట్టే జీవోను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల స్వామి అన్నారు. మంగళవారం మిరుదొడ్డి డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్‌కు వినతి పత్రం అందజేశారు. మండల కన్వీనర్ మద్దెల అంజయ్య, భోజన కార్మికులు ఉన్నారు.